నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

జోగులాంబ గద్వాల

శనివారం 14 అక్టోబర్ 2023
SATURDAY, OCTOBER 14, 2023

JOGULAMBA GADWAL

పేజీలు : 12
PAGES




ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కుచినెర్లకు చెందిన కాంగ్రెస్, బీజేపీ నేతలు

# సంక్షేమపథ కాలనువివరి ంచాలి

- ప్రతి కార్యకర్తకూ అండగా ఉంటా..
- ప్రతిపక్షాల కల్లబొల్లి మాటలు నమ్మొద్దు
- స్వరాష్ట్రంలోనే పేదలకు లబ్ధి
- బీఆర్ఎస్‌ను మరోసారి ఆశీర్వదించండి
- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి
- కారెక్కిన కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు

8లో..



సెంటర్ స్ప్రెడ్‌లో..

# టికెట్లపై తలో చేయి

## ఉమ్మడి జిల్లా కాంగ్రెస్‌లో సిగపట్లు

- పార్టీలో భగ్గుమంటున్న వర్గవిభేదాలు
- పెరుగుతున్న ఆశావహులు
- అధిష్ఠానం తీరుపై నాగం ఫైర్
- నా తడాఖా చూపుతానని సవాల్
- ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తానని జగదీశ్వర్‌రావు అల్టిమేటం జారీ
- మక్తల్, నారాయణపేట, గద్వాల టికెట్లు స్థానికులకే ఇవ్వాలని పట్టు
- పాలమూరులో బీసీలకు ఇవ్వకుంటే అంతుచూస్తామని హెచ్చరిక
- టికెట్లు అమ్ముకుంటున్నారని అధిష్ఠానంపై శ్రేణుల ఫైర్
- మూకుమ్మడిగా రాజీనామాలు చేస్తామని హెచ్చరికలు

కాంగ్రెస్ పార్టీలో ఇంకా అభ్యర్థులు ఖరారు కాకపోవడంతో నేతల వ్యవహారం తలో‘చేయి’గా మారింది. ఎన్నికల షెడ్యూల్‌ను ఈసీ ప్రకటించినా.. అభ్యర్థుల ఎంపికకు ఇంకా కసరత్తు కొనసాగుతున్నది. దీంతో పార్టీలో రోజురోజుకూ ఆశావహులు పెరుగుతున్నారు. టికెట్ వరిస్తుందో.. లేదో అన్న మీమాంసలో వారికున్న మార్గాల్లో లాబీయింగ్‌కు పాల్పడుతున్నారు. ముందుగానే నాకంటే.. నాకంటూ.. నేతలు ప్రచారం చేస్తుండడంతో టికెట్ల లొల్లి తారాస్థాయికి చేరింది. అయితే ముందు నుంచి పార్టీని నమ్ముకున్న నేతలను కాదని ఇతర పార్టీల నుంచి వచ్చిన జంప్ జిలానీలకు సీట్లు కేటాయిస్తారన్న వార్తలతో భగ్గుమంటున్నారు. టికెట్లు గుట్టుగా అమ్ముకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పార్టీ అధిష్టానం తీరుపై నాగం జనార్దన్‌రెడ్డి ఆగ్రహం చెందగా.. టికెట్ కేటాయించకుంటే కొల్లాపూర్ నుంచి ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తానని జగదీశ్వ ర్‌రావు అల్టిమేటం జారీ చేశారు. మక్తల్, నారాయణపేట, గద్వాల టికెట్లు స్థానికులకు, పాలమూరు నుంచి బీసీలకు ఇవ్వాలని శ్రేణులు పట్టుబట్టాయి. ఆశించిన స్థాయిలో టికెట్ల కేటా‘యింపుగా’ లేకుంటే పార్టీని నమ్ముకున్న వారంతా మూకుమ్మడిగా రాజీనామాలు చేస్తామని హెచ్చరిస్తున్నారు. ఇలా కాంగ్రెస్‌లో టికెట్ల కోసం కుంపటి రగులుతున్నది.

– మహబూబ్‌నగర్, అక్టోబర్ 13
(నమస్తే తెలంగాణ ప్రతినిధి)



చిన్నారికి మెమెంటో అందజేస్తున్న కలెక్టర్ క్రాంతి

## ఆడపిల్లలకు చదువే ఆధారం

- నేను ఐఏఎస్ కావడానికి నా తల్లి మాటలే కారణం: కలెక్టర్ వల్లూరు క్రాంతి
- ఘనంగా అంతర్జాతీయ బాలికా దినోత్సవం

8లో..

## గద్వాల ఎస్పీగా రితిరాజ్



బాధ్యతలు స్వీకరిస్తున్న ఎస్పీ

8

సెంటర్ స్ప్రెడ్‌లో..



గద్వాల ఎంఏఎల్‌డీ డిగ్రీ కళాశాలలో బతుకమ్మలతో లెక్చరర్లు, విద్యార్థులు

# పూల పండుగొచ్చింది

బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో.. అంటూ ఇక ఊరూరా పాటల సందడి మొదలు కానున్నది. సంప్రదాయబద్ధంగా పట్టుచీరలతో అందంగా ముస్తాబైన తెలంగాణ మహిళలు తమకే సొంతమైన బతుకమ్మ ఉత్సవాలను నిర్వహించుకోనున్నారు. ప్రతి ఏడాది ఆడపడుచులంతా ఆతృతతో ఎదురుచూసే బతుకమ్మ పండుగ శనివారం నుంచి ప్రారంభం అవుతోంది. సమైక్య పాలనలో ప్రాభవం కోల్పోయిన పండుగకు స్వరాష్ట్రంలో గుర్తింపునిచ్చిన సర్కారు పల్లెలు, పట్టణాల్లోనూ అధికారికంగా నిర్వహిస్తున్నది. తొమ్మిది రకాల పూలతో చేపట్టే బతుకమ్మలతో ప్రకృతి పండుగగా పిలుచుకుంటాం. అయితే ఇప్పటికే విద్యాసంస్థల్లో వేడుకలు షురూ అయ్యాయి. శుక్రవారం పాలమూరు యూనివర్సిటీలో విద్యార్థులు బతుకమ్మ ఆడారు.

– నాగర్‌కర్నూల్ (నమస్తే తెలంగాణ)/కల్వకుర్తి, అక్టోబర్ 13

- ఆడపడుచులకు అపూర్వ గౌరవం
- నేటి నుంచి ఊరూరా ఉత్సవాలు
- తొమ్మిది రోజుల పాటు నిర్వహణ
- చీర సారెలు పెట్టిన ప్రభుత్వం
- నేడు ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభం
- 22న సద్దుల బతుకమ్మతో ముగింపు
- పీయూలో ముందుగానే మొదలైన వేడుకలు

